ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 30, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

## వర్షాలతో రైతుల కళ్లలో ఆనందం నెలకొంది



-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-హన్మాజీపేట, మల్లారం గ్రామాల్లో నక్కావాగును పరిశీలించిన ప్రభుత్వ విప్




- సెలవుల్లో కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్..
- ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు బ్రేక్!
- జిల్లాలో 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- కానీ దారి చూపే అధికారి లేరు!
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కడ?
- ప్రజలకు, ఉద్యోగులకు తప్పని నిరీక్షణ!

# రిజిస్ట్రేషన్ శాఖలో పరిపాలన.. గందరగోళం..!

సెలవుల్లో కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్..

కరీంనగర్ క్రైం, జూలై 29 (ప్రజాజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖలో పరిపాలనా వ్యవస్థ స్తంభించిన పరిస్థితి నెలకొంది. జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండగా ,ఆయన స్థానంలో ప్రత్యామ్నాయ అధికారిని నియమించకపోవడంతో శాఖ పనితీరు గందరగోళంగా మారింది. సాధారణంగా ప్రజలకు కనిపించని ఈ సమస్య ఇప్పుడు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రోజువారీ పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో పని చేస్తున్నాయి. భూముల క్రయవిక్రయాలు ,విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లు, వివాదాస్పద పత్రాల పరిశీలన, ఉద్యోగుల పరిపాలనా అంశాలు, స్టాంప్ పేపర్ల సరఫరా వంటి కీలక వ్యవహారాలన్నీ జిల్లా రిజిస్ట్రార్ పర్యవేక్షణలోనే జరుగుతాయి. అలాంటి కీలక బాధ్యతలు నిర్వహించే అధికారి సెలవులో ఉండటంతో శాఖలో నిర్ణయాలు తీసుకునే

## గంజాయిపై కరీంనగర్ పోలీసుల కీలక చర్య

- 38 కేసుల్లో పట్టుబడిన 63 కిలోల గంజాయి దహనం

కరీంనగర్ క్రైం, జూలై 29 (ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మరో కీలక చర్య చేపట్టింది. కమిషనరేట్





## పెద్దపల్లి జిల్లాలో కుండపోత వర్షం

- కమాన్‌పూర్‌లో అత్యధికంగా 141.4 మి.మీ. నమోదు

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో బుధవారం పలుచోట్ల కుండపోత వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కమాన్‌పూర్ మండలంలో 141.4 మిల్లీమీటం

## విధుల్లో నిర్లక్ష్యం...

- బుధవారం తాళం వేసిన ప్రభుత్వ కార్యాలయాలు

ధర్మారం,జూలై 29 (ప్రజా జ్యోతి):ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బుధవారం గ్రామంలోని పశు వైద్యశాల కార్యాలయం మరియు పల్లె దవాఖాన కార్యాలయాలు తాళం వేసి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అత్యవసర పనుల కోసం వచ్చిన ప్రజలు అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు





# ఘనంగా మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

## –జర్నలిస్టులహక్కులపరిరక్షణకు నిరంతర పోరాట యోధుడు సాగర్

## జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా.



**వేములవాడ,జూలై,29:ప్రజాజ్యోతి.** తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం, అక్రిడిటేషన్ల మంజూరు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి అండగా నిలుస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీ.యు. డబ్ల్యూ.జె. హెచ్ 143)రాష్ట్రప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, ఆయన జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల గొంతుకగా నిలవడంతో పాటు, రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం కూడా మీడియా ప్రతినిధుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వృత్తి గౌరవం పెంపు వంటి అంశాల్లో ఆయన పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, సంఘాన్ని బలోపేతం చేయడంలో, ప్రతి పాత్రికేయుడికి న్యాయం జరిగేలా నిరంతరం ఉద్యమాలు చేపట్టడంలో మారుతి సాగర్ ముందుండి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ జర్నలిస్టు సమాజం కోసం ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పోరాటాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలమని, ఆ ఐక్యతను కాపాడుతూ, టీ. యు.డబ్ల్యూ.జె.ఏ.జె. హెచ్ – 143ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంలో మారుతి సాగర్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పాత్రికేయుల హక్కుల కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కమిటీ, వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మారుతి సాగర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం జీవిస్తూ జర్నలిస్టు సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రసూల్, ఉపాధ్యక్షుడు సిహెచ్.దేవరాజ్, పంపరి. నాగరాజు,ఫహద్, దెబ్బేటి.ప్రవీణ్, రాపెల్లి. గంగాధర్, సంటి.రాజేందర్, షబ్బీర్ బండి రజని, ఆసీమ్, లక్ష్మీనారాయణ, రాము, తదితరులు పాల్గొని మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్దపల్లి జిల్లాలో కుండపోత వర్షం

## – కమాన్‌పూర్‌లో అత్యధికంగా141.4 మి.మీ. నమోదు



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లాలో బుధవారం పలుచోట్ల కుండపోత వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కమాన్‌పూర్ మండలంలో 141.4 మిల్లీమీటర్ల వం– ర్షపాతం నమోదుకాగా, రామగుండం మండలంలో 135.4 మిల్లీమీటర్లు, పెద్దపల్లి మండలంలో 111.6 మిల్లీమీటర్లు, పాలకుర్తి మండలంలో 114.4 మిల్లీమీటర్లు, రామగిరి మండలంలో 108.6 మిల్లీమీటర్లు, అంతర్గాం మండలంలో 101.2 మిల్లీమీటర్ల వం– ర్షపాతం నమోదైంది. ఇతర మండలాల్లో ధర్మారంలో 95.8 మిల్లీమీటర్లు, మంథనిలో 89.6 మిల్లీమీటర్లు, ఎలిగేడులో 63.8 మిల్లీమీటర్లు, జూలపల్లిలో 51.4 మిల్లీమీటర్లు, ముత్తారం (మంథని)లో 49.8 మిల్లీమీటర్లు, శ్రీరాంపూర్‌లో 47.6 మిల్లీమీటర్లు, ఓదెలలో 42.8 మిల్లీమీటర్లు, సుల్తానాబాద్‌లో 42.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల కారణంగా పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, వాగులు, కాలువల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వాగులు, వంతెనల వద్ద జాగ్రత్తలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ సాహితీ శిఖరం, మహాకవి.సి.నా.రె

## – విక్కుర్తిలక్ష్మీనారాయణప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,జులై,29:ప్రజాజ్యోతి.**తెలంగాణ సాహితీ శిఖరం, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 95వ,జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "బహుముఖ ప్రజ్ఞాశాలి సినారె రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ మండ లం హనుమాజీపేట గ్రామంలో 1931 జూలై 29న జన్మించాడని, విశ్వంభర, కర్పూర వసంత రాయలు, జల పాతం, అజంతాసుందరివంటిప్రముఖరచనలుచేశారని, 1988లో 'విశ్వంభర' కావ్యాని కి జ్ఞానపీఠఅవార్డు,పద్మశ్రీ,పద్మభూషణ్ వరించాయని, ఎన్నో మధురమైన సినీ గీతాలను రచించి తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేశారని, రా జ్యసభ సభ్యుడిగా, తెలుగు విశ్వవి ద్యాలయం వైస్ ఛాన్సలర్ గా సేవలు అందించారని, మూడున్నర వేలకు పై గా అద్భుతమైన సినిమా పాటలు రాశా రని,'అమ్మను మించిదైవమున్నదా'వంటి ఎప్పటికీ నిలిచిపోయే పాటలను అందించారని, 1993 నుంచి ఆంధ్ర సరస్వత పరిషత్ అధ్యక్షునిగా విలక్షణ కార్యక్రమాలురూపొందించితెలుగుభాష సాహిత్య, సాంస్కృ తిక అభ్యుద యానికి తోడ్పడ్డారని, తన అపూర్వమై న కవిత్వంతో, సాహిత్య సృజనతో తె లంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు డాక్టర్ సి.నారాయణ రెడ్డి అని, తెలుగు భాషకు, సాహిత్యా నికిఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమైనవని, ఆయన రచనలు తరత రాలకు స్ఫూర్తిగా నిలుస్తూ తెలుగు సా హిత్య సంపదను మరింత సుసంపన్నం చేశాయని, ఆ మహాకవి ఆశయాలు, సాహిత్య వారసత్వం చిరకాలం వెలుగొందాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దు ర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ లో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

### – సర్పంచ్ మేడిశెట్టి పద్మ



**ఎల్లారెడ్డిపేట జూలై 28 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి నూతనంగా ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు లో ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు చేశారు. బుధవారం రోజున గ్రామ సర్పంచ్ మేడిశెట్టి పద్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కృష్ణ హరి గ్రామ ఉపసర్పంచి శ్రీకాంత్ పాఠశాల కాంప్లెక్స్ సముదాయం ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడు కదిరే రమేష్ టీచర్ ఆంజనేయులు తామర్ లావణ్య ప్రీ ప్రైమరీ టీచర్లు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సీనియర్ రిపోర్టర్ కు వాసవి మీడియా రత్న అవార్డు....



**ఎల్లారెడ్డిపేట జూలై 28 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన సీని యర్ రిపోర్టర్ చేపూ రి నాగరాజుకు 2025 సంవత్సరానికి గాను వాసవి ఇంటర్నేషనల్ వారు ప్రతిష్టాత్మకమైన వాసవి మీడియా రత్న అవార్డును ప్రధానం చేశారు .గత30 సంవత్సరాల నుండి పత్రిక రంగంలో సామాజిక కథనాలు ప్రజల సమస్యలను ఆర్థిక నిపుణుల శీర్షికలను పల్లెల అభివృద్ధికి సేవలంది ంచినందుకు గాను అవార్డు ఇచ్చినట్లు వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అందజేశారు ఇరుకుల్లా రామకృష్ణ చేతుల మీదుగా 1116 రూపాయలు నగదు ,మెడల్, మెమొంటో ను చేపూరు నాగరాజుకు అందజేశారు.

# గంజాయిపై కరీంనగర్ పోలీసుల కీలక చర్య

## 38 కేసుల్లో పట్టుబడిన 63 కిలోల గంజాయి దహనం





కరీంనగర్ క్రైం, జూలై 29 (ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మరో కీలక చర్య చేపట్టింది. కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 38 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 63 కిలోల 621 గ్రాముల గంజాయితో పాటు ఒక గంజాయి మొక్కను బుధవారం అధికారికంగా దహనం చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, తెలిపారు. మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినరేటర్ వద్ద డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో, పోలీస్ కమిషనర్ సమక్షంలో గంజాయిని నిబంధనల ప్రకారం దహనం చేశారు. నేరాల నియంత్రణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు కరీంనగర్ పోలీసులు కట్టుబడి ఉన్నారని, డ్రగ్స్‌పై ఎలాంటి రాజీ ఉండదని సీపీ తెలిపారు. కోర్టు ఆదేశాలు, చట్టపరమైన నిబంధనలను అనుసరించి స్వాధీనం చేసిన మాదకద్రవ్యాలను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు శ్రీనివాస్ జి, వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు రఫీక్, శ్రీలత, ఆర్ఐలు రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, వెంకటరమణ ఇన్సినరేటర్ ప్లాంట్ ప్రతినిధులు తిరుపతి, ప్రభాకర్ రెడ్డితో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ రేగళ్ల రాముకు నీరుకుల్లా సర్పంచ్ ఘన సన్మానం



సుల్తానాబాద్: జులై 29 (ప్రజా జ్యోతి) ఇటీవల బదిలీపై సుల్తానాబాద్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన రేగళ్ల రామును బుధవారం నీరుకుల్లా గ్రామ సర్పంచ్ దళితరత్న అవార్డు గ్రహీత, మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గ ఇన్చార్జ్ కాంపల్లి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేగళ్ల రాముకు పూలగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాంపల్లి సతీష్ మాట్లాడుతూ, ప్రజలకు నిష్పాక్షికంగా, పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించడంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన రేగళ్ల రాము తన అనుభవం, సేవా దృక్పథంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# భారీ వర్షాలకు భోజన్నపేట వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచివేత

## – వంతెన నిర్మించాలని గ్రామస్థుల విజ్ఞప్తి



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 29 (ప్రజాజ్యోతి): జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో భోజన్నపేట సమీపంలోని వాగు ఉప్పొంగి ప్రవహించడంతో బుధవారం ఉదయం నుంచి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగు రోడ్‌డ్యామ్‌పై భారీగా వరద నీరు ప్రవహించడంతో అధికారులు, స్థానికులు ముందస్తు జాగ్రత్తగా రాకపోకలను నిలిపివేశారు. దీంతో పెద్దపల్లి నుంచి భోజన్నపేట మీదుగా మూలసాల, అంకంపల్లి, ఓదెల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే భోజన్నపేట గ్రామం నుంచి పెద్దపల్లికి నిత్యావసరాలు, వైద్యం, ఇతర పనుల నిమిత్తం వెళ్లాల్సిన ప్రజలు వాగు దాటలేక ఇబ్బందిపడ్డారు. వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇరువైపులా ఉన్న రైతుల వరి పొలాలు నీట మునిగి పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటోందని, వాగులో వరద ఉధృతి పెరగడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా భోజన్నపేట వాగుపై ఎత్తైన వంతెన నిర్మించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వంతెన నిర్మిస్తే వర్షాకాలంలోనూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగుతాయని వారు అభిప్రాయపడ్డారు.

# గురు పౌర్ణమి సందర్భంగా గురువులను సత్కరించి ఆశీర్వాదం పొందిన బీజేపీ నాయకులు



ముస్తాబాద్, జూలై 29 ( ప్రజా జ్యోతి ):ముస్తాబాద్, జూలై 29: గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలంలోని బందనకల్ వాసుదేవ ఆశ్రమంలోని శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆశ్రమంలోని పూజ్య శ్రీ రేపాక రామశర్మ ని గురుపూజోత్సవంతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ముస్తాబాద్ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకుని పూజ్య శ్రీ రాజు గురుస్వామి ని సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగు అంజాగౌడ్, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్, గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేష్, ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి, కోశాధికారి జిల్లెళ్ల మల్లేష్, గూడెం ఉపసర్పంచ్ దగ్గు నవీన్, తోట్ల మల్లేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, ఆర్. శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు కస్తూరి గాల్‌రెడ్డి, కరెడ్ల రమేష్, కస్తూరి కార్తీక్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు దీటి సత్యం, నిరటి సాయికుమార్, రాగుల వంశీ, వినయ్, చల్ల శివకృష్ణ, ఆకాష్, వెంకటేష్, పున్నం అనిల్, శ్యామ్ తదితరులు, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువుల మార్గదర్శకత్వం సమాజానికి వెలుగుదీపమని, వారి ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరి జీవితాన్ని సన్మార్గంలో నడిపిస్తాయని నాయకులు పేర్కొన్నారు. గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువులను సత్కరించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని వారు అన్నారు.



# శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బోనాల వేడుకలు



చొప్పదండి, జూలై 29 (ప్రజాజ్యోతి): చొప్పదండిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఆధ్వర్యంలో భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకొని వాటిని ఆచరించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డైరెక్టర్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్ అధ్యాపకులు, రాజేశం, రేఖ, సతీష్, మౌనిక రమాదేవి, వందన, జగన్, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలసదనాన్ని సందర్శించిన. డీసీపీ రామ్‌రెడ్డి..



**సుల్తానాబాద్, జులై 29:(ప్రజాజ్యోతి)** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఉన్న చిల్డ్రన్ హోమ్ బాలసదనంలో ఇద్దరు బాలికలు అదృశ్యమైన ఘటనపై పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి బుధవారం స్వయంగా బాలసదనాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. రామగుండం ఏసీపీ జి. కృష్ణతో కలిసి సదనంలోని భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల పరిస్థితి, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు బాలికలు బాలసదనం ప్రహరీ గోడ దూకి వెళ్లిపోయిన ఘటన నేపథ్యంలో డీసీపీ అక్కడికి చేరుకుని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వనిత నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికలు ఎలా బయటకు వెళ్లారు, ఘటన జరిగిన సమయం, అప్పటి పరిస్థితులు, భద్రతా చర్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం బాలసదనంలో 50 మంది విద్యార్థులు ఉన్నట్లు ఇన్‌చార్జి వివరించారు. అనంతరం విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహారం, ఇతర సౌకర్యాలతో పాటు వారి సామగ్రిని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ భూక్య రామ్‌రెడ్డి మాట్లాడుతూ, అదృశ్యమైన బాలికల ఆచూకీ కోసం పోలీసులు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. సుల్తానాబాద్ సీఐ పోన్నమనేని రంజిత్‌రావు పర్యవేక్షణలో సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్, ఎలిగేడు ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో గాలింపు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాల ఫుటేజీ, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే బాలికల ఆచూకీ గుర్తించి క్షేమంగా తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. బాలికల కుటుంబ సభ్యులు బాలసదనానికి చేరుకోవడంతో డీసీపీ వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పోలీసులు పూర్తి స్థాయిలో గాలింపు చేపట్టారని, బాలికలను సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. అనంతరం డీసీపీ బాలసదనం పరిసరాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో బాలసదనం సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




# వర్షాలతో రైతుల కళ్లలో ఆనందం నెలకొంది

## -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
## -హన్మాజీపేట, మల్లారం గ్రామాల్లో నక్కా వాగును పరిశీలించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, జులై, 29: ప్రజాజ్యోతి.** వర్షాలతో రైతుల కళ్లలో ఆనందం నెలకొందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట, మల్లారం గ్రామాల్లో ఉదయం నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఉధృతంగా ప్రవహిస్తున్న నక్కావాగు ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాగు పరిసర ప్రాంతాల్లో రైతులతో మాట్లాడి వారి వ్యవసాయ పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు మర్రిపల్లి వేణు మాట్లాడుతూ నిన్నటి వరకు తనకు ఉన్న రెండు ఎకరాల్లో కేవలం ఒక ఎకరం మాత్రమే వరి నాటు వేశానని ఈరోజు నుండి కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో మరో ఎకరం సాగు చేయడానికి సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు.. వర్షాలు కురవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.. అనంతరం విప్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభా వం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవ కాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరిం చడంతో ప్రభు త్వం అప్రమత్తమైందన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో వ్యవసాయ, సాగు నీటి, ఆరోగ్య తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వరి సాగుకు నీటి కొరత ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని కందులు, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటల సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి గిరి ప్రదక్షిణ నిర్వహించి రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించామని చెప్పారు. అదేవిధంగా జూలై 30, 31 మరియు ఆగస్టు 1 తేదీల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వరుణయాగాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరు కానున్నట్లు వెల్లడించారు. నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలతో హన్మాజీపేట ప్రాంతంలోని నక్కా వాగు ఉధృతంగా ప్రవహించడం రైతుల్లో కొత్త ఆశలు నింపిందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నిరాశ చెందిన రైతులు ఇప్పుడు మిగిలిన భూముల్లోనూ దున్ని వరి నాట్లు వేస్తున్నారని తెలిపారు. వర్షాలు రావడంతో పంటలపై మళ్లీ ఆశలు చిగ రించాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రం లోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు, బ్యారేజీలు, ప్రాజె క్టులు నిం డిపోయి భూ గర్భ జలాలు పెరగాలని, రైతులకు సమృ ద్ధి గా సాగు నీరు అం దాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిప ంటలతో సుభిక్షంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



# నైపుణ్యాభివృద్ధి కోర్సులకు శిక్షకురాళ్లకు దరఖాస్తుల ఆహ్వానం



**రామగిరి, జూలై 29 (ప్రజాజ్యోతి) :** 2026-27 ఆర్థిక సంవత్సరానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నైపుణ్యాభివృద్ధి కోర్సులకు శిక్ష కురాళ్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్స్, స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ తదితర కోర్సుల్లో బోధించేందుకు ఆసక్తి, అర్హత, అనుభవం కలిగిన సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు సంబంధిత అనుభవ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఆగస్టు 10, 2026 సాయంత్రం 5 గంటలలోపు రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఏరియా పర్సనల్ విభాగాన్ని సంప్రదించాలని కోరారు.

# ఈ కేవైసీ పేరిట ప్రజలను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ



**చొప్పదండి, జూలై 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజలను ఈ కేవైసీ పేరుతో మీసేవ ఆధార్ సెంటర్ చుట్టూ తిప్పుతూ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భక్తుల లక్ష్మీనా రాయణ విమర్శించారు. ఆధార్ సెంటర్ ల చుట్టూ తిరుగుతున్న ఆధార్ అప్డేట్ కావడం లేదని, తల్లి తండ్రులు పిల్లలను వెంటేసుకుని వచ్చి గంటలు తరబడి వేచి ఉంటున్నారని అన్నారు. ఆధార్ సెంటర్లలో సర్వర్ సరిగా పనిచేయక కంప్యూటర్లు మోరాయిస్తున్నాయని, 24 గంటలు పని చేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. కేవైసీ త్వరగా కాకపోవడంతో ఎక్కడ కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డు లో తొలగిస్తారో అని భయాందోళనలకు గురవుతు న్నారని అన్నా రు. ప్రజల ఆందోళన దృశ్య రేషన్ కార్డు ఈ కేవైసీ గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రామునిపల్లి ఎస్సీ కాలనీలో చెత్త తొలగించండి



సుల్తానాబాద్: జూలై 29 (ప్రజా జ్యోతి) మండలంలోని రామునిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఏడో వార్డు సభ్యుడు ఆవునూరి సతీష్ తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఒకేచోట చెత్తను పోగు చేసినప్పటికీ, దానిని తరలించడం లేదని ఆరోపించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెత్త ఇళ్ల వద్దకు చేరి దుర్వాసన, దోమలు, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఏడో వార్డు సభ్యుడు ఆవునూరి సతీష్ తో పాటు కాలనీవాసులు కోరారు.

## వర్షాల కు ప్రజలను అప్రమత్తం చేయాలి.

### – తహసిల్దార్ రా పెల్లి రాముడు



కాల్వ శ్రీరాంపూర్ జూలై 29 (ప్రజా జ్యోతి) వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని తహసిల్దార్ రా పెల్లి రాముడు రెవెన్యూ సిబ్బందితోపాటు. పోలీస్ మండల పరిషత్ అధికారులకు .ప్రజలకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల తమ కార్యాలయంలో బుధవారం రోజున అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి. పలు సూచనలు ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీధర్. ఏఎస్ఐ నీలిమ . ఆర్ ఐ వినోద్ .రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొంగి పొర్లి ప్రవహిస్తున్న. వాగులను పరిశీలించిన డిసిపి. ఏసీపి



కాల్వ శ్రీరాంపూర్ జూలై 29 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ. అంకంపల్లి .తదితర గ్రామాల్లో. వర్షాలకు పొంగి పొర్లి ప్రవహిస్తున్న వాగులు, కాలువలను పెద్దపెల్లి డిసిపి భూక్య రామిరెడ్డి .ఏసిపి గజ్జి కృష్ణ .బుధవారం రోజున పరిశీలించారు. ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీరి వెంట ఎస్సై సుధాకర్. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భగత్‌నగర్ డెకాయిటీ కేసు ఛేదించిన పోలీసులు

- మామ ఇంటిని దోచిన అల్లుడు, మనుమడు
- కుటుంబ సభ్యులపై కత్తులు, డమ్మీ పిస్టళ్లతో బీభత్సం
- మీరట్‌లో ముగ్గురు అరెస్ట్, ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు
- రూ.2.09 లక్షల నగదు, 43.67 గ్రాముల బంగారం
- 64.98 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం



కరీంనగర్ క్రైం, జూలై 29 (ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరాన్ని కలవం పరిచిన భగత్‌నగర్ సంచలన ఇంటి డెకాయిటీ కేసును పోలీ సులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. బాధితుడి ఇంటి వివరాలు తెలిసిన సొంత అల్లుడు, మనుమడే ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారులుగా తేలడం కేసులో సంచలనంగా మారింది. ఉత్తరప్రదే శ్‌లోని మీరట్‌కు చెందిన ముగ్గురు నిందితులను సల్మాన్ అలియాస్ భూరే ,యాదవ్ (22),సల్మాన్ అలియాస్ పిమాన్ (22), మెహమ్మద్ హాసిన్ (19)లను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 2.09 లక్షల నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం... భగత్‌నగర్‌కు చెందిన ఎం. డి. అజ్మత్ అలీ ఇంట్లో అర్ధరాత్రి సమయంలో ఐదుగురు దుండగులు డమ్మీ పిస్టళ్లు, కత్తులతో చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించారు. అనంతరం వారి చేతులు, కాళ్లు కట్టేసి ఇంట్లోని నగదు, బంగారం, వెండి ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపింది. ఘటనపై కేసు నమోదు చేసిన కరీంనగర్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను క్షుణ్ణంగా విశ్లేషించారు. దోపిడీ అనంతరం నిందితులు దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై హుజురాబాద్ వైపు వెళ్లి, పెద్ద పాపయ్యపల్లి సమీపంలో వాటిని వదిలి వెళ్లినట్లు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల ఆనవాళ్లు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ వరకు చేరడంతో ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో గాలింపు చేపట్టాయి. రైల్వే స్టేషన్ ద్వారా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2.09 లక్షల నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో బాధితుడి సొంత అల్లుడు రజావుద్దీన్, మనుమడు అజీమ్ రజానే ఈ డెకాయిటీకి ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. గతంలో పలు నేర కేసుల్లో నిందితుడైన రజావుద్దీన్ కుటుంబ కలహాల కారణంగా మామ ఇంట్లో కొంతకాలం నివసించాడు. ఆ సమయంలో ఇంట్లోని నగదు, బంగారం ఎక్కడ ఉంచుతారో పూర్తిగా తెలుసుకున్నాడు. అనంతరం ఆర్థిక ఇబ్బందులు, డబ్బు వివాదాల నేపథ్యంలో మామపై కక్ష పెంచుకుని తన కుమారుడు, మీరట్‌కు చెందిన మరో ముగ్గురితో కలిసి దోపిడీకి పక్కా పథకం రచించినట్లు విచారణలో తేలింది. ఈ నెల 20న మీరట్ నుంచి రైలులో రామగుండం చేరుకున్న నిందితులు, 21వ తేదీ అర్ధరాత్రి భగత్‌నగర్‌లోని ఇంటిపై దాడి చేసి దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన ముగ్గురు నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తీసుకువస్తుండగా, పరారీలో ఉన్న ప్రధాన నిందితులు రజావుద్దీన్, అజీమ్ రజాతో పాటు మరో ఇద్దరి కోసం ప్రత్యేక బృందాలు ముమ్మరంగా గాలింపు కొనసాగిస్తున్నాయని సీపీ పేర్కొన్నారు



# ఉపసర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలి

### –అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన ఉపసర్పంచ్ ల ఫోరం



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 29 ప్రజాజ్యోతి; పెద్దపల్లి జిల్లా పరిధిలోని 262 గ్రామ పంచాయతీల్లో ఇటీవల ఎన్నికైన ఉపసర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉపసర్పంచ్ ఫోరం ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు జంగ్ అనిల్ ఆధ్వర్యంలో బుధవారం ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఫోరం నాయకులు గ్రామాల్లో తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సరైన గుర్తింపు, అధికారాలు, గౌరవ వేతనం కల్పించాలని ఫోరం నాయకులు కోరారు. అలాగే ఉపసర్పంచ్‌లకు నెలకు రూ. 5,000, వార్డు సభ్యులకు రూ. 3,000 గౌరవ వేతనం మంజూరు చేయాలని, గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల పేర్లను తప్పనిసరిగా నమోదు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, పంచాయతీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు, తీర్మానాలు, చెక్కులపై ఉపసర్పంచ్‌లకు సంతకం చేసే అధికారం కల్పించాలని, మండల స్థాయిలో నిర్వహించే గ్రామాభివృద్ధి సమావేశాలకు ఉపసర్పంచ్‌లను కూడా ఆహ్వానించి వారికి తగిన గుర్తింపు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగు జంపన్న (జానీ), నాయకులు బోనగిరి అజయ్ కుమార్, ఎలిగేటి మల్లేశం, తీగుల్ల సతీష్ రెడ్డి, బరత స్వామి, సామల నాగభూషణం, అరిగె రవికుమార్, తమ్మనవేణి రాజయ్య, కత్తెర్ల లచ్చయ్య, తడ్వాయి ప్రమోద్ రెడ్డి, కోల తిరుపతి, బెజ్జంకి యమున రాజేందర్, అయిలవేని తిరుపతి, దయ్యాల రజిత, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో.. పరిపాలన గందరగోళం!

-సెలవుల్లో కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్..
-ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు బ్రేక్!
-జిల్లాలో 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
-కానీ దారి చూపే అధికారి లేరు!
-ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కడ?
-ప్రజలకు, ఉద్యోగులకు తప్పని నిరీక్షణ!

కరీంనగర్ క్రైం, జూలై 29 (ప్రజాజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖలో పరిపాలనా వ్యవస్థ స్తంభించిన పరిస్థితి నెలకొంది. జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండగా, ఆయన స్థానంలో ప్రత్యామ్నాయ అధికారిని నియమించకపోవడంతో శాఖ పనితీరు గందరగోళంగా మారింది. సాధారణం గా ప్రజలకు కనిపించని ఈ సమస్య ఇప్పుడు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రోజువారీ పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో పనిచేస్తున్నాయి. భూముల క్రయవిక్రయాలు, విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లు, వివాదాస్పద పత్రాల పరిశీలన, ఉద్యోగుల పరిపాలనా అంశాలు, స్టాంప్ పేపర్ల సరఫరా వంటి కీలక వ్యవహారాలన్నీ జిల్లా రిజిస్ట్రార్ పర్యవేక్షణలోనే జరుగుతాయి. అలాంటి కీలక బాధ్యతలు నిర్వహించే అధికారి సెలవులో ఉండటంతో శాఖలో నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయిందని సమాచారం. ఈ నెల 13వ తేదీ నుంచి జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండగా ఇంతవరకు ఇన్‌ఛార్జ్ అధికారిని నియమించలేదు. దీంతో సబ్ రిజిస్ట్రార్‌లకు క్లిష్టమైన రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో ఎదురయ్యే సందేహాలకు సమాధానం చెప్పే అధికారి లేక ఇబ్బందులు




ఎదురవుతున్నాయి. ఫలితంగా అనేక ఫైళ్లు పెండింగ్‌లో ఉండిపోతున్నాయని తెలుస్తోంది.

**జీతాల బిల్లులు.. స్టాంప్ పేపర్లు.. అన్నీ ఆలస్యం...**

జిల్లా రిజిస్ట్రార్ ఆమోదం అవసరమయ్యే ఉద్యోగుల జీతాల బిల్లులు, ఫ్రాంకింగ్ యంత్రాలకు సంబంధించిన చలానాలు, స్టాంప్ పేపర్ల సరఫరా, కోర్టు ఉత్తర్వుల అమలు, వివిధ పరిపాలనా అనుమతులు వంటి అనేక పనులు ఆలస్యమవుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. ప్రతిరోజూ కార్యాలయాలకు వచ్చే ప్రజలు కూడా సమయానికి పనులు పూర్తికాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.

**ఇన్‌ఛార్జ్ ఉన్నా.. అందుబాటులో లేరా?**

కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ బాధ్యతలను వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అధికారికి అదనపు బాధ్యతలుగా అప్పగించినట్లు తెలిసినా, ఆయన అక్కడి పనులతో బిజీగా ఉండటంతో కరీంనగర్ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అత్యవసర నిర్ణయాలు తీసుకోవాల్సిన సందర్భాల్లో కూడా ఆలస్యం జరుగుతోందని శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

**డీఐజీకి అదనపు బాధ్యతలు..**

అయినా సమస్యకు పరిష్కారం లేదు...

ఇటీవల నిజామాబాద్ డీఐజీ ట్వింకిల్ జైన్‌కు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల అదనపు బాధ్యతలు అప్పగించినప్పటికీ, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని సమాచారం. దీంతో సమస్య మరింత తీవ్రమైందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్..**

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వెంటనే పూర్తి స్థాయి ఇన్‌ఛార్జ్ జిల్లా రిజిస్ట్రార్‌ను నియమించాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు. కీలకమైన రిజిస్ట్రేషన్ శాఖలో ఒక ఉన్నతాధికారి సెలవులో ఉన్న ప్రతిసారి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం శాశ్వత ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ రిజిస్ట్రేషన్ శాఖలో నెలకొన్న పరిస్థితి ప్రజల్లో అనేక ప్రశ్నలకు దారితీస్తోంది. "ఉన్నతాధికారి లేకుంటే శాఖ మొత్తం ఎందుకు నిలిచిపోవాలి?" అనే ప్రశ్నకు అధికారులు ఎలాంటి సమాధానం చెబుతారో వేచి చూడాల్సి ఉంది.

## 63 అడుగుల శ్రీ గణపతి మహారాజ్ కర్రపూజ మహోత్సవం



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 ప్రజాజ్యోతి: పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 63 అడుగుల శ్రీ గణపతి మహారాజ్ కర్రపూజ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఛత్రపతి యువసేన వ్యవస్థాపకులు శివంగారి సతీష్ కుమార్ పాల్గొని శ్రీ గణపతి మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న గణపతి మహోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివంగారి రాజేష్, రాజగోపాల్, అన్న శ్రీను, పెంజర్ల రాకేష్, వెంకటేష్, శ్రావణ్ రావు, తిరుమల్, మహంత కృష్ణ, హరీష్, అఖిల్, వంశీ, శివ, మహేందర్, కిరణ్, శ్రీనివాస్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అధిక సంఖ్యలో గణేష్ భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ముసురు వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

– అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు వెళ్లండి

– ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి



కొనరావుపేట, జూలై 29 (ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం లో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు వెళ్ళండి అని కొనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి, పిలుపునిచ్చారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉన్నందున ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని సూచించారు. ఈ సందర్భంగా రైతులు పొలాలకు వెళ్తున్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ తీగలు విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రమాద కార ప్రాంతాలకు వెళ్ళవద్దని హెచ్చరించారు.

## వట్టిమల్ల గ్రామ రోడ్డు భద్రతపై ఉపసర్పంచ్ గళం...

–స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఉపసర్పంచ్ గంగారం సంపత్ వినతి...

కొనరావుపేట, జూలై.29(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ ప్రధాన రహదారి, సనుగుల ఎక్స్ రోడ్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వట్టిమల్ల సమీప ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణ భద్రత కోసం వెంటనే రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని, మా గ్రామ ప్రజల ప్రాణాలకు భద్రత ఏర్పాటు చేయాలని వట్టిమల్ల గ్రామ ఉపసర్పంచ్ గంగారం సంపత్... రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో తగినంత వీధి లైటింగ్, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో దూసుకెళ్తున్నాయని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు పెరుగుతున్నాయని



ఆయన లేఖలో పేర్కొన్నారు. అలాగే, ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న జడ్పీహెచ్ఎస్ వట్టిమల్ల పాఠశాల వద్ద ప్రతిరోజూ ఎంతోమంది విద్యార్థులు రహదారిని దాటుతున్నప్పటికీ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల వారి ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా...ప్రమాదం జరగకుండా ముందే చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్థులు తరుపున ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వట్టిమల్ల 1 వ వార్డు మెంబర్ గొల్లపల్లి మాధవి – సాయికుమార్, పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై సర్పంచుల నిలదీత

### – పరిష్కారానికి అధికారుల భరోసా.....

### – ఎల్లారెడ్డిపేట మండల సర్వసభ్య సమావేశం..



**ఎల్లారెడ్డిపేట జూలై 29 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల సర్వసభ్య సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చ రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల విద్యుత్తు ,ఇసుక ,విద్యా సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం అధ్యక్షతన నిర్వహించారు. . ఈ సమావేశంలో ఏఎంసీ చైర్పర్సన్ షేక్ షహరాబేగం మండల అభివృద్ధి అధికారి సత్తయ్య తాసిల్దార్ సుజాత మండల విద్యాధికారి కృష్ణ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇండ్లని చోరీకి పాల్పడుతున్న దొంగలు



**గంభీరావుపేట జూలై 29 (ప్రజాజ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఇంట్లో నుంచి 8 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 25 వేల రూపాయలు నగదును దుండగులు అర్ధరాత్రి అపహరించారు. రెండు రోజుల క్రితం ఇంటి యజమాని పత్తి స్వామి రాజ్ యొక్క మామ అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు అని తెలుసుకొని, కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ వెళ్లారు. దీంతో ఇంటికి తాళం వేసి ఉండగా, ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా ను పగలగొట్టి బీరువాలోని బంగారము, వెండి, నగదును, చోరీకి పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఇంటి వద్ద కోతులు లోపలికి, బయటికి వెళ్తుండటాన్ని గమనించిన చుట్టుపక్కల వాళ్ళు కుటుంబ సభ్యులు ఇంట్లో ఉన్నారని అనుకొని ఇంటి యజమానికి ఫోన్ చేయగా, తాము కరీంనగర్‌లో ఉన్నామని తెలిపారు. దీంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న డీఎస్పీ నాగేంద్ర చారి , సిఐ వెంకటేష్, ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఇంటి యజమాని పోలీస్ స్టేషన్లో బంగారము వెండి నగదు పోయాయని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వరద పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### – శిథిలావస్థ ఇళ్లలో ఉండొద్దు

### – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 29 ప్రజాజ్యోతి ;** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం పరిశీలించారు. వరద పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకుని ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు రోజుల పాటు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ నివసించవద్దని, అలాంటి కుటుంబాలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా నీరు నిల్వ ఉండటం, వరద ముప్పు ఏర్పడటం వంటి పరిస్థితులపై నిరంతరం నిఘా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌కు కలెక్టర్ సూచించారు. మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు పూదరి మహేందర్, తోట ఫణీందర్, అక్కపల్లి క్రాంతి సుజాత, నదీమ్, తూముల లత సుభాష్, మొలుగురి కమల్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుడి ఇంటికే కన్నం

### – రూ.26 లక్షల చోరీలో నిందితుడు అరెస్ట్

### – షిఫ్ట్ కారు, రూ.17.60 లక్షల నగదు స్వాధీనం



**కరీంనగర్ క్రైం, జూలై 29 (ప్రజాజ్యోతి):** నమ్మిన స్నేహితుడే నట్టేట ముంచిన ఘటనలో కరీంనగర్ రూరల్ పోలీసులు భారీ ఇంటి చోరీ కేసును ఛేదించారు. భూమి అమ్మకంతో వచ్చిన రూ. 26 లక్షల నగదును దోచుకునేందుకు పక్కా ప్రణాళిక రచించిన బాధితుడి చిన్ననాటి స్నేహితుడు తగరం శంకర్ లాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరో మహిళతో కలిసి నిందితుడు నేరపూరిత కుట్ర పన్ని ఈ చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏక్లాస్పూర్ గ్రామానికి చెందిన గుడిమల్ల శ్రీనివాస్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ నగరంలోని మాణిక్యేశ్వరి నగర్, తెగలగుట్టపల్లిలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇటీవల భూమి విక్రయించగా వచ్చిన రూ. 26 లక్షల నగదును ఇంట్లో దాచిపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ చిన్ననాటి స్నేహితుడు తగరం శంకర్ లాల్ మరో మహిళతో కలిసి డబ్బు అపహరించేందుకు ముందస్తుగా కుట్ర పన్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బాత్రూంలో దాచిన నగదును ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు సాంకేతిక ఆధారాలు,ఇతర సమాచారాన్ని విశ్లేషించి నిందితుడి జాడను గుర్తించారు. బుధవారం బొమ్మకల్ వద్ద నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల సందర్భంగా తగరం శంకర్ లాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చోరీ చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుని వద్ద నుండి షిఫ్ట్ కారు,రూ. 17 లక్షల 60 వేలను,ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు,నిందితుడిని పట్టుకొని కేసు ఛేదనకు దోహదపడిన రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి,బృందాన్ని పోలీసు కమిషనర్ అభినందించారు.

## శంకరపట్నం లో బీసీ నాయకుల శ్రమదానం

**శంకరపట్నం జూలై 29(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుంచి మండల కార్యాలయం వైపు వెళ్ళే దారిలో రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. ఈ పరిస్థితి గమనించిన విశ్వకర్మ సంఘం మండల నాయకులు, స్థానిక షాప్స్ నిర్వాహకులు నర్సింగోజు రవీంద్రాచారి, కస్తూరి రమేష్ చారి గార్లు గమనించి రోడ్డు సరిచేయాలని వర్షంలో తడుస్తూ శ్రమదానం చేశారు, ఈ మార్గం గుండా వెళ్తున్న బీసీ ఉద్యమ నాయకుడు జక్కని సంజయ్ కుమార్ తోటి మిత్రులను గమనించి వర్షంలో తడుస్తూ వారితో పాటు భుజం తట్టి తన తన వంతు బాధ్యతను నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా మారుతున్నాయని, చూడకుండా వెళ్తే ప్రాణాలకు ప్రమాదమని గుర్తించి ప్రజలు జాగ్రత్తగా ప్రయాణం చేయాలని కోరారు, సంబంధిత అధికారులు, స్థానిక గ్రామ పంచాయతీ పాలకమండలిలు స్పందించి అట్టి గుంతలను పూడ్చాలని కోరారు.





# జవహర్ నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశాలకు జూలై 31 వరకు దరఖాస్తులు

**– జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 ప్రజాజ్యోతి:** జవహర్ నవోదయ విద్యాలయ సమితి, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2027--28 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే లిలిజవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ కు ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ వరకు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర, హుజూరాబాద్, కరీంనగర్, మహదేవ్‌పూర్, మంథని, పెద్దపల్లి, సిరిసిల్ల, సుల్తానాబాద్, వేములవాడ బ్లాకుల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే జవహర్ నవోదయ విద్యాలయం, కరీంనగర్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ విద్యా సంవత్సరం నుంచి జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మల్యాల, మెట్‌పల్లి బ్లాకుల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయం, జగిత్యాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్‌ను 2026 నవంబర్ 28 (శనివారం) నిర్వహించన ున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఎలాంటి దరఖాస్తు రుసుము లేకుండా ఈ నెల 31వ తేదీ లోగా నవోదయ విద్యాల య సమితి అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు .దరఖా స్తుకు అవసరమైన అర్హత ు, ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివ రాల కోసం సంబంధిత జ వహర్ నవోదయ విద్యా లయాన్ని సంప్రదించాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద కోరారు.

# ప్రజల ఆరోగ్యంపై రాజీ లేదు : ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి. అంకిత్ రెడ్డి..

**– గోదావరిఖనిలో మెరుపు తనిఖీలతో కల్తీ వ్యాపారులకు హెచ్చరిక**

**– నిషేధిత రంగులు, పునర్వినియోగ వంటనూనె, అపరిశుభ్ర ఆహారంపై కఠిన చర్యలు**

**– భారీగా కల్తీ, నాణ్యతలేని ఆహార పదార్థాల స్వాధీనం.. అక్కడికక్కడే ధ్వంసం**





**గోదావరిఖని, జూలై 29 (ప్రజాజ్యోతి)** ప్రజల ఆరోగ్యంపై రాజీ పడేది లేదని, ప్రజల ఆరోగ్య రక్షణను అత్యున్నత బాధ్యతగా భావిస్తూ పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి. అంకిత్ రెడ్డి గోదావరిఖని పట్టణంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీలు కల్తీ ఆహార వ్యాపారులకు గట్టి హెచ్చరికగా నిలిచాయి. మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీ సహకారంతో బస్ స్టాండ్, మార్కండేయ కాలనీ పరిసర ప్రాంతాల్లోని ఆహార వ్యాపార సంస్థలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన బృందం, ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే పలు ఉల్లంఘనలను వెలుగులోకి తీసుకొచ్చింది. తనిఖీల్లో నాని మండి ఫ్యామిలీ రెస్టారెంట్‌లో నిషేధిత ఫుడ్ కలర్స్‌తో తయారు చేసిన చికెన్, పునర్వినియోగ వంటనూనె, కాశ్మీర్ స్వీట్స్ అండ్ స్నాక్స్‌లో అపరిశుభ్రంగా నిల్వ ఉంచిన మిఠాయిలు, పాతబడిన చిప్స్, జైకా మండి రెస్టారెంట్‌లో ఫుడ్ కలర్స్‌తో తయారు చేసిన మండి రైస్, పచ్చి గుడ్లతో తయారు చేసిన మయోనైస్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. సంబంధిత సంస్థలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, భవిష్యత్తులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రజలు తినే ఆహారం సురక్షితంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించడం ఫుడ్ సేఫ్టీ విభాగం ప్రధాన బాధ్యత. అలాంటి బాధ్యతను కచ్చితత్వంతో నిర్వర్తిస్తూ, నిబంధనల అమలులో రాజీ పడకుండా చర్యలు తీసుకుంటున్న వి. అంకిత్ రెడ్డి వంటి అధికారులు సమాజానికి ఎంతో అవసరమని ప్రజలు ఆశ భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగితే ఆహార వ్యాపారుల్లో బాధ్యత పెరగడమే కాకుండా, ప్రజలకు సురక్షితమైన ఆహారం అందుబాటులోకి రావడానికి దోహదపడుతుందనీ అభిప్రాయపుతున్నారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని వి. అంకిత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ

**వేములవాడ,జులై,29:ప్రజాజ్యోతి.**గురువారం రోజున వేములవాడ, సిరిసిల్ల లో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈసందర్భంగా బుధవారం రోజున సాయంత్రం సిరిసిల్ల లోని రగుడు బై పాస్ జంక్షన్,బస్ షెల్టర్ ప్రాంతాలను, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ట్యాంక్ బండ్ పార్క్ ప్రాంతాలను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిల ోపరిశీలించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.



# రేపు వేములవాడ పట్టణంలో ముగ్గురు మంత్రుల పర్యటన

**వేములవాడ,జులై,29:ప్రజాజ్యోతి.** వేములవాడలో పర్యటించను న్న మంత్రులు తుమ్మల నాగే శ్వరరావు ,పొన్నంప్రభాకర్ ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉదయం 07:30 నిమిషాలకు మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరిలక్ష్మణ్ కుమార్ భీమేశ్వరస్వామి వారిని దర్శించుకుంటారుఉదయం8:00 గంటలకు వరుణ యాగంలో పాల్గొనను న్నమంత్రులుఉదయం9:00గంటలకుమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 09:15 నిమిషాలకు స్వామివారిని దర్శించుకున్న మంత్రివర్యులుఉదయం 10 :00 గంటలకు గుడి చేరవు ట్యాంక్ బండ్, సుందరీకరణ పార్ర్భారంభ ంఉదయం10:30 నిమిషాలకు వేములవాడ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద 1 కోటి 60 లక్షల రూపాయలతోఅభివృద్ధిపనులకు శంకుస్థాపనఉదయం11 :15 నిమిషాలకు సిరిసిల్ల పట్టణం ర గుడు జంక్షన్ వద్ద నేతన్నల జో ట (నాడే) స్టాచ్యు ప్రారంభంతదుపరి జిల్లా కలెక్టర్ కార్యా లయంలో సమావేశంలో పాల్గొం టారు.

# సాయిబాబా ఆలయానికి బియ్యం లడ్డు అందించిన తనుశ్రీ చైర్మన్ ఎలుక సంతోష్



**తిమ్మాపూర్ జూలై 29 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున తనుశ్రీ చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ ఆలయానికి 60 కిలోల బియ్యం షిరిడి నుండి ప్రత్యేకంగా తెప్పించిన లడ్డు ను ఆలయా చైర్మన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో తనుశ్రీ డెవలపర్స్ సిఎండి ఎలుక సంతోష్ కుమార్ తనుశ్రీ రీజనల్ మేనేజర్లు రఘుపతి, సంతోష్ నాయక్,ఆంజనేయులు,శాంతి కుమార్, గణేష్, సంపత్, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి, బోనాల వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,29:ప్రజాజ్యోతి.** గురు పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణంతో పాటు రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో, వేములవాడ పట్టణంలో బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన ఆయన, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా గురువుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# కుండపోతకు కూలిన కిరాయి ఇల్లు..

## – నిరాశ్రయురాలైన నిరుపేద మహిళ



**రామగిరి, జూలై 29 (ప్రజాజ్యోతి):** ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు ఓ నిరుపేద కుటుంబ జీవితాన్ని అతలాకుతలం చేశాయి. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ముత్యం మంగ నివసిస్తున్న కిరాయి ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ఆమె కుటుంబం ఒక్కసారిగా నిరాశ్రయులైంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడటంతో ప్రాణాపాయం తప్పినప్పటికీ, ఇంట్లోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా ధ్వంసమై కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ప్రస్తుతం వారు బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందుతున్నారు. ఘటన విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అత్యవసర ఆర్థిక సాయం అందించడంతో పాటు, ప్రభుత్వ గృహ పథకాల ద్వారా శాశ్వత నివాసం కల్పించాలని ఆయన కోరారు. ప్రకృతి విపత్తుల వల్ల ఇలాంటి పరిస్థితుల్లో చిక్కుకున్న కుటుంబాలను వెంటనే ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా కేబినెట్ చైర్మన్ మేకల మారుతి మాట్లాడుతూ, దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు మానవత్వంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టి, బాధిత కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. ప్రస్తుతం స్థానికులు కూడా కుటుంబానికి సహాయం అందించాలని కోరుతున్నారు.

# ఎస్ఆర్‌డీఎస్ ఎఫ్‌టీఈ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టర్‌కు సమ్మె నోటీసుతో వినతిపత్రం



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 ప్రజాజ్యోతి:** ఎస్ఆర్‌డీఎస్ (వీబీజీ--రామ్‌జీ) ఎఫ్‌టీఈ ఉద్యోగుల పే స్కేల్ అమలు, పెండింగ్ వేతనాల తక్షణ విడుదల, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు, పదోన్నతులు, బదిలీలు తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పెద్దపల్లి జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు, డీఆర్‌డీవోకు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ కార్యాచరణకు అనుగుణంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రవ ంలో పెద్దపల్లి జిల్లా జేఏసీ చైర్మన్ బొంగాని వెంకటేష్ గౌడ్, కంపూ ్యటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షురాలు తడుపునూరు సుజాత, హెచ్ఆర్ మేనేజర్ రమేష్, మధుకర్, లక్ష్మణ్, మహమ్మద్ హసన్, లావణ్య, కొమురయ్య, బత్తుల సమ్మయ్య, కోటేష్, గట్టయ్య, సతీష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు. అవసరమైతే దీనిని ప్రజాజ్యోతి దినపత్రిక శైలిలో మరింత పదునైన శీర్షిక, ఉపశీర్షికతో కూడా సిద్ధం చేయగలను.

# పే స్కేల్ అమలు చేయాలని వినతి



**రామగిరి, జూలై 29 (ప్రజాజ్యోతి) :**వి. బి. జీ రామ్‌జీ (ఉపాధి హామీ) ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా రామగిరి మండల ఎంపీడీఓ బద్రి శైలజా రాణికి ఉద్యోగులు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. మంత్రి సీతక్క ప్రకటించిన పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, గ్రేడ్ పే, పదోన్నతులు, ట్రావెల్ అలవెన్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఆగస్టు 15లోపు ప్రభుత్వం స్పందించకపోతే 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనలు చేపడతామని జేఏసీ రాష్ట్ర ట్రెజరర్ కొండ సత్యనారాయణ హెచ్చరించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ పుల్కం రాజు

## – శాత్రాజుపల్లి రోడ్డులో గల కల్వర్టు వద్ద జేసీబీతో మురుగు, చెత్త చెదారం తొలగింపు!





**వేములవాడ,జులై,29:ప్రజాజ్యోతి.** పాత ఇళ్ల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి.. ప్రమాదాల వేళ మున్సిపల్, పోలీస్ శాఖలకు సమాచారం ఇవ్వాలిగత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని 15వ వార్డు శాత్రాజుపల్లి ప్రధాన రహదారి లో గల కల్వర్ట్ ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షపు నీరు నిలిచిపోయిన ప్రాంతాలను పరిశీలించి, కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన పిచ్చి మొక్కలు, మురుగు మరియు చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తక్షణమే తొలగించారు. వరద నీరు సాఫీగా సాగిపోయేలా చర్యలు చేపట్టి, స్థానికులకు ఎలాంటి తీవ్ర ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వర్షాల దృష్ట్యా పట్టణ ప్రజలందరూ తగిన జాగ్రత్తలు వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా శిథిలావస్థకు చేరుకున్న పాత ఇళ్లలో నివాసముంటున్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు మారాలని కోరారు. వర్షాల వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం ఏర్పడినా వెంటనే మున్సిపల్ సిబ్బందికి గానీ,పోలీస్,శాఖఅధికారులకు గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం ముగిసే వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు అందించడానికి మున్సిపల్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు అన్నారపు శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

# వెరిటాస్ కిడ్స్ స్కూల్ లో ఘనంగా బోనాల జాతర వేడుకలు



**కొత్తపల్లి/జూలై 29 (ప్రజా జ్యోతి)**వెరిటాస్ కిడ్స్ స్కూల్ లో ఘనంగా బోనాల జాతర వేడుకలను నిర్వహించిన స్కూల్ చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్ గారు మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా అమ్మ వారికి పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు

# ఇనుముల సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, జూలై 29 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపాలిటీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తల్లి ఇనుముల గౌరమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. మంథని భగత్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గౌరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి శ్రీధర్ బాబు తోపాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళి అర్పించారు.

# తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి

.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి బోర్‌వెల్‌కు రీచార్జ్ పిట్, రైతులకు ఫార్మ్‌పాండ్ ఏర్పాటు చేయాలి

..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్ 15లోపు పూర్తి చేయాలి

..రెండవ విడత అర్హుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

...సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూలై-29 ప్రజా జ్యోతి:
భూగర్భ జలాలను పెంపొందించి ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, గ్రామీణాభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కార్యక్రమాల అమలు తీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీ జీ రామ్ జీ (ఎదీ+=ూవీ+) పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పిస్తూ వారి అంగీకారంతో పంటకుంటలు (ఫార్మ్‌పాండ్స్) ఏర్పాటు చేయాలని, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ూజుూ) పంటకుంటల ఏర్పాటులో ప్రత్యేక చొరవ చూపాలని, ముఖ్యంగా ప్రతి ఆయిల్‌పామ్ రైతు తప్పనిసరిగా ఫార్మ్‌పాండ్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి బోర్‌వెల్ వద్ద రీచార్జ్ పిట్ ఏర్పాటు చేసి భూగర్భ జలాల పునరుద్ధరణకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఎంపికను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్ 15లోపు పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లతో పాటు గుడిసెల్లో నివసిస్తున్న అర్హుల కోసం ప్రతిపాదించిన గృహాల వివరాలను రేపటిలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇంటి స్థల స్లాబ్ విస్తీర్ణం 750 చదరపు గజాలకు మించకుండా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి 90 రోజుల ఉపాధి హామీ పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల (×ూు) నిర్మాణానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో అందేలా పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) నరేందర్, డి. ఆర్. డి. ఓ. కాళిందిని ,పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవో లు,సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



ధర్మారం, జూలై 29 (ప్రజా జ్యోతి న్యూస్): వ్యాస మహర్షి జన్మదినమైన ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాస మహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహించి, ఆయన జీవిత విశిష్టత, భారతీయ సంస్కృతిలో గురువు స్థానం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో వ్యాస మహర్షి శ్లోకాన్ని పఠింపజేశారు. గురువు యొక్క గొప్పతనం, గురు-శిష్య సంప్రదాయ౦ం విశిష్టతను ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీమోహనాచార్యులు ఉదాహంణ కథల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. గురువును గౌరవించడం ప్రతి విద్యార్థి కర్తవ్యమని, గురువు చూపే మార్గమే విజయానికి పునాదిగా నిలుస్తుందని సూచించారు. ఈ సందర్భంగా ఖానంపల్లి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, గొల్లపల్లి ప్రధానోపాధ్యాయురాలు రజితలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల సహ ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్ లక్ష్మణ్, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ సౌమ్య, విద్యార్థులు పాల్గొన్నారు. గురు పౌర్ణమి వేడుకలు విద్యార్థుల్లో గురువుల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించేలా, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేలా నిర్వహించబడినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో అధికారుల విస్తృత పర్యటన

ప్రజల భద్రతకు ప్రాధాన్యం.. అప్రమత్తంగా ఉండాలని సూచనలు



ధర్మారం,జూలై 29(ప్రజా జ్యోతి న్యూస్): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు బుధవారం విస్తృతంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, కూలిపోయే ప్రమాదంలో ఉన్న గృహాలు,నీట మునిగే అవకాశమున్న ప్రాంతాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు. దొంగతుర్తి గ్రామంలో వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరంగా ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆర్ఐ నవీన్ కుమార్ సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోడారీ మంగ ,మాజీ ఎంపీపీ కోడారి హనుమయ్య,వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి పలు ఇళ్లను పరిశీలించి ప్రజలకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అన్ని చర్యలు చేపడుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# విధుల్లో నిర్లక్ష్యం...

- బుధవారం తాళం వేసిన ప్రభుత్వ కార్యాలయాలు






ధర్మారం,జూలై 29 (ప్రజా జ్యోతి):ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బుధవారం గ్రామంలోని పశు వైద్యశాల కార్యాలయం మరియు పల్లె దవాఖాన కార్యాలయాలు తాళం వేసి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అత్యవసర పనుల కోసం వచ్చిన ప్రజలు అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ, కొందరు అధికారులు విధులను నిర్లక్ష్యం చేస్తూ కార్యాలయాలకు హాజరుకాకపోవడం విమర్శలకు తావిస్తోంది. విధి నిర్వహణ సమయంలో కార్యాలయాలు మూసి ఉండటం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని గ్రామస్థులు మండిపడుతున్నారు. పశువులకు వైద్య సేవలు అవసరమైన రైతులు, ఆరోగ్య సమస్యలతో వచ్చిన రోగులు అధికారులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాలు ఎందుకు మూసి ఉంచారనే విషయంపై ఎలాంటి సమాచారం కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు విధి సమయాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

## భూముల రీ సర్వే చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ తహసీల్దార్



ఇల్లంతకుంట జూలై 29(ప్రజజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం మొత్తం భూముల విషయం లో రీ సర్వే చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట తహసీల్దార్ రాచకాట్ల సురేష్ తెలిపారు. సర్వేలో భాగంగా మొదట సిరికొండ గ్రామం ఎంపిక అయ్యిందన్నారు ఈ సందర్బంగా సిరికొండ గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి, సర్వేయర్, లైసెన్స్ సర్వేయర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండగట్టులో గిరి ప్రదక్షిణ.. వరుణ పూజలు

### సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ప్రార్థనలు



జమ్మికుంట జూలై 29 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురి టసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక వరుణ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ గిరి ప్రదక్షిణలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అ-ర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, చెరువులు, జలాశయాలు నిండాలని, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా ఫలించాలని నేతలు స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ విశిష్టతను కొనియాడుతూ భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిన బతుకమ్మ కుంట మత్తడి: పరిశీలించిన అధికారులు, సర్పంచ్



సారంగాపూర్, జూలై 29 (ప్రజా జ్యోతి):సారంగాపూర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు స్థానిక బతుకమ్మ కుంట వరద ఉధృతికి మత్తడి తెగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చేకుట అరుణ -శేఖర్, ఎం.ఆర్.ఓ వహిదోద్దీన్, అటవీ శాఖ అధికారి రవికుమార్ లు బుధవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ముమ్మరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుంట మత్తడి తెగడంతో వరద నీరు వృథాగా పోతోందని, నీరు వృథా కాకుండా నిల్వ ఉండేలా తక్షణ జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వెంటనే మత్తడికి మరమ్మతులు చేపట్టేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. వర్షాలు ఇంకా కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అధికారుల వెంట గ్రామానికి చెందిన పలువురు రైతులు, స్థానికులు ఉన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు బిరుదు మధుసూదన్ దంపతులకు ఘన సన్మానం

మంథని, జూలై 29 (ప్రజాజ్యోతి): మంథని పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు బిరుదు మధుసూదన్ వెంకట రమణ జ్యోతి దంపతులకు బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై మధుసూదన్ దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారి విద్యా సేవలను కొనియాడుతూ జ్ఞాపికలను అందజేశారు. వక్తలు మాట్లాడుతూ బిరుదు మధుసూదన్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలను పెంపొందించడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు ప్రభుత్వ పాఠశాలలో సేవలందించి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గురువుకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో మధుసూదన్ అందించిన మార్గదర్శకత్వాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ తన సేవా కాలంలో



సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం విద్యార్థులతో అనుబంధాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం హాజరైన వారందరూ దంపతులతో కలిసి జ్ఞాపకార్థంగా ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహెందర్ రెడ్డి, మంథని ఎంఈఓ లక్ష్మి, పాఠశాల హెడ్ మాస్టర్ సుమలత, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, మోహన్ శర్మ, ఉపాధ్యాయుల సంఘాల జిల్లా, మండల నాయకులు, సహచర ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయి పరిశీలన....

### - డ్రైనేజీ, వరద నీటి పారుదల పనులను వేగవంతం చేయాలి



కరీంనగర్ కార్పొరేషన్,జూలై 29(ప్రజా జ్యోతి ):- కరీంనగర్ నగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో టూ టౌన్ సమీపంలోని నాలా, మంచిర్యాల్ చౌరస్తా నాలా, వి-పార్క్ సమీపంలోని నాలాతో పాటు నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన డ్రైనేజీ, వరద నీటి పారుదల పనుల పురోగతిని సమీక్షించిన మేయర్, పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాల దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అత్యవసర చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు యంత్రాంగాన్ని వినియోగించి నీటి పారుదల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం, డీఆర్ఎఫ్ బలగాలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న వారు తమ భద్రత దృష్ట్యా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈరోజు 43వ డివిజన్‌లో గోడ కూలి పక్కన ఇంటి పై పడిపోగా గోడను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించి ప్రమాదాన్ని నివారించినట్లు తెలిపారు. నగరంలోని ఇతర ప్రమాదకర భవనాలు, గోడలను కూడా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా పనిచేయాలని మేయర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో నగర ప్రజలు వెంటనే మున్సిపల్ కాల్ సెంటర్ నంబర్ 98499 06694 లేదా తమ సంబంధిత డివిజన్ కార్పొరేటర్‌ను సంప్రదించాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , కార్పొరేటర్లు పడాల శ్రీజ అజయ్ , పొన్నం లక్ష్మీ మొండయ్య , నునావత్ భాస్కర్ నాయక్ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో 88.43% ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి

జగిత్యాల టౌన్, జూలై 29 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎస్ఐఆర్' కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 88.43 శాతం డిజిటలైజేషన్ పనులు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా ప్రగతి వివరాలు:ధర్మపురి: 92.06 శాతం (జిల్లాలోనే ప్రథమ స్థానం)కోరుట్ల: 87.74 శాతంజగిత్యాల: 85.63 శాతంఅధికారులకు సీఈఓ కీలక ఆదేశాలు:ఓటర్ల నమోదు ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు నమోదు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా క్రాస్ వెరిఫై చేయాలని ఆదేశించారు. డేటా నమోదులో ఎలాంటి తప్పులు దొర్లినా, లోపాలు ఉన్నా వాటిని వెంటనే సరిదిద్ది నివేదికలు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డిజిటైజేషన్ వంద శాతం పూర్తి చేసేలా చర్యలు



కరీంనగర్ కార్పొరేషన్, జులై 29(ప్రజా జ్యోతి ):- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డిజిటైజేషన్ వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయం నుండి నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎమ్మార్వోలు రాజేష్, నర్సింహారావు, వెంకటలక్ష్మి హాజరయ్యారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, డిజిటైజేషన్, వివరాల నమోదు, రేష్నలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్న తీరు, డిజిటైజేషన్ పూర్తైన వివరాలు తదితర విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి పి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురము గడువు ముగుస్తున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటైజేషన్ ప్రక్రియతో రేష్నలైజేషన్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. షిఫ్టెడ్, డబల్ ఓట్లు, డెత్ ఓటర్లకు సంబంధించిన ఏఎస్ డి జాబితా వివరాలను పొలిటికల్ పార్టీల వారికి అందజేయాలన్నారు. బిఎల్ఓలు నమోదు చేసిన వివరాలను పరిశీలించి.. లోపాలుంటే సరి చేయాలన్నారు. సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ( రేష్నలైజేషన్) ప్రక్రియను పూర్తి చేసి... ఓట్ల ఎక్కువ తక్కువ లేకుండ జాగ్రత్తలు తీస్కోవాలన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు ముగుస్తున్న ందున ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోకుండా... ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓ లకు అందించి ఆన్ లైన్ డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేస్కోవాలని పిలుపు నిచ్చారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా 80 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ డిజిటైజేషన్ పూర్తైందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను అందించని వారు బిఎల్ఓ లకు రెండు రోజుల గడువులో అందించి... ఆన్ లైన్ నమోదు పూర్తి చేస్కున్నేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు సూచించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు రాజేష్, నర్సింహారావు, వెంకట లక్ష్మీ, అధికారులు సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన పూడూరు ప్రభుత్వ పాఠశాల



కొడిమ్యాల, జూలై 29 (ప్రజాజ్యోతి): మండలంలో అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పూడూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జలమయమైంది. పాఠశాల మైదానంలో పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు, దుర్వాసన పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిల్వ నీటిని తొలగించి పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేయడంతో పాటు పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వకుండా తగిన డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## భారీ వర్షాలకు బుగ్గారం మండలం అతలాకుతలం రాత్రంతా నీటిలోనే బిక్కుబిక్కుమంటూ గడిపిన కుటుంబాలు

–వెల్గొండ, గంగాపూర్‌లో తీవ్ర నష్టం బాధితులకు

అండగా ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీ సిబ్బంది

బుగ్గారం, జూలై 29 (ప్రజాజ్యోతి): బుగ్గారం మండలంలో మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిత్యావసర వస్తువులు తడిసి పాడవగా, చిన్నారులు, వృద్ధులు రాత్రంతా భయాందోళనల మధ్య గడిపారు. మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన తౌటు మల్లయ్య ఇంట్లోకి భారీగా వరద నీరు చేరి ఇల్లు మొత్తం నీటితో నిండిపోయింది. ఇంటి సామగ్రి, నిత్యావసర వస్తువులు నీటిలో తడవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బాధిత కుటుంబానికి అధికారులు తక్షణమే సహాయం అందించాలని గ్రామస్థులు కోరారు. అదే విధంగా గంగాపూర్ గ్రామానికి చెందిన ఏశాల రాయలింగు ఇంట్లోకి కూడా వరద నీరు చేరి బియ్యం, చింతపండు, ఇతర నిత్యావసర వస్తువులు తడిసి పాడయ్యాయి. రాత్రంతా వరద నీటిలోనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని తమ కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని వేడుకున్నారు. బాధితులకు భరోసాభారీ వర్షాల నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ పలు గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. పూర్తిగా నీట మునిగిన సల్లూరి లక్ష్మి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని సురక్షిత ప్రాంతానికి తరలించి తాత్కాలిక వసతి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి మళ్లింపునకు ప్రత్యేక చర్యలు



మరోవైపు గ్రామాల్లో నిలిచిపోయిన వరద నీటిని తొలగించేందుకువెల్గొండ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ బండ్ల అంజయ్య, నాయకులు నీలం సంతోష్, పంచాయతీ కార్యదర్శి సతీష్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది, పోలీసుల సహకారంతో నీటి మళ్లింపు చర్యలు చేపట్టారు. కాల్వలను శుభ్రం చేసి ఇళ్లలో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు యంత్రాలతో చర్యలు కొనసాగించారు. భారీ వర్షాలు బుగ్గారం మండల ప్రజలను ఒక్కసారిగా కష్టాల్లోకి నెట్టాయి. ప్రకృతి విపత్తు సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగంగా స్పందించి బాధితులను ఆదుకోవడం అభినందనీయం. అయితే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, వరద నివారణ చర్యలు చేపట్టినప్పుడే ఇటువంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం, నష్టపరిహారం అందించి పునరావాస చర్యలు వేగవంతం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు బెజ్జారాపు రాజు, పెద్దనవేణి రూప ఓదన్న తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువుని సత్కరించిన శిష్యుడు



(కోరుట్ల రూరల్,ప్రజా జ్యోతి, జూలై 29) కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలోని శిష్యుడు రత్నాకర్ గృహంలో తండ్రియాల వాస్తవ్యులు గురువు కుమార్ నంబి సీతారామచార్యులు గౌరవప్రదంగా ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు తమ గురువులను గుర్తు చేసుకున్నారు. 72 మంది సింహాసనాదీశ్వరులలో ఒకరుగా వడగనమ్మి పీఠాధిపతులు రామానుజుల వారికి నవరత్నాలలో ఒకరుగా అట్లాగే వారు ఆచార్యులకు అత్యంత విశ్వాసనీయ పాత్రలుగా కిడంబి అచ్చన్ వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఆంధ్రపూర్ణ చార్య వడగనశిబిగా పిలుస్తా ఉంటారు తిరు నక్షత్రం పుట్టినటువంటి స్థలం మిథున సాలగ్రామం జన్మ స్థలం దత్తాయి పల్లె హైదరాబాద్ సమతా మూర్తి దగ్గర వారి వంశస్థులు వారి జెండాను పట్టుకొని వారి వంశంలో కుమార్నంబి వారి కుమారుని పేరే వారి వంశముగా కుమారముగా వెలుగొందుతున్న సీతారామాచార్యులు ఈ యొక్క రామానుజ ఆచార్యులు 72 సూత్రాలను అలాగే శ్రీ భాష్యకారుల జ్ఞానాన్ని పంచదారులైనటువంటి విశ్వకర్మలకు శంఖచక్ర నామ సంవత్సరయనాలనిస్తూ తెలంగాణలో మరి సేవ చేస్తూ ఉన్నారు. చిన్న జీయర్ స్వామి కూడా అత్యంత ప్రీతి పాత్రులు శత ప్రతిష్టాపన చార్యులు అలాగే పుణ్యక్షేత్ర అనువంశియ అర్చకులుగా ఉన్నారు. ఆయన మాట్లాడుతూ శత ప్రతిష్టాపన పూర్తికాగా ప్రస్తుతం సహస్ర ప్రతిష్టాపన తమ ధ్యేయమని తెలియజేశారు. ఈ గురు పౌర్ణమి ప్రత్యేకత గురువులను గౌరవించుకోవడమేనని ఆయన తెలియజేశారు. తమ శిష్యుడు తనను గౌరవించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లును అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల టౌన్, జూలై 29 (ప్రజా జ్యోతి):జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు ఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాన్ని అలంకరించి, పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.

## పొలం పనుల్లో విషాదం.. విద్యుత్ షాక్‌తో రైతు మృతి



గొల్లపెల్లి జూలై 29 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శంకరరావు పేట గ్రామానికి చెందిన రైతు దర్ర రాజన్న పొలంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన రాజన్నను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిసింది. రైతు ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# జగిత్యాల జిల్లాను వణికించనున్న భారీ వర్షాలు:



### – కలెక్టర్ సత్యప్రసాద్ హై అలర్ట్!



జగిత్యాల టౌన్, జూలై 29 (ప్రజా జ్యోతి): వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. జూలై 29, 30 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వార్తతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారీ వర్షాల కారణంగా తలెత్తే ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని కలెక్టర్ ధీమా వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే సహాయ సహకారాలు అందించడం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 24 గంటల కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. వరదలు లేదా ఇతర ప్రమాదాలు సంభవిస్తే ప్రజలు వెంటనే 7989193131 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని ఆయన స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్‌కు అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు మెరుపు వేగంతో స్పందించి, సహాయక చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు. ఇక ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు స్వీయ జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని కలెక్టర్ గుర్తుచేశారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అడుగడుగునా నిఘా ఉంచాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, వంకలు, చెరువులు మరియు నీటి ప్రవాహాలు ఎక్కువగా ఉన్న ప్రమాదకరమైన ప్రాంతాలకు అస్సలు వెళ్లకూడదని గట్టిగా హెచ్చరించారు. ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ అధికారిక సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వాతావరణ మార్పులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆ ప్రకటనలో కోరారు.

## భారీ వర్షాల హెచ్చరిక: ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న బీర్‌పూర్ ఎస్సై సబ్బాని రాజు

బీర్‌పూర్, జూలై 29 (ప్రజా జ్యోతి): భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బీర్‌పూర్ ఎస్సై సబ్బాని రాజు స్థానిక ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యతని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మరియు సురక్షితంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వర్షాల సమయంలో ప్రజలు లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు మరియు కాలువల దగ్గరకు వెళ్లవద్దని ఎస్సై సబ్బాని రాజు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షం పడుతున్నప్పుడు రోడ్లపైకి అనవసరంగా రాకూడదని, ప్రమాదకరమైన చెట్లు, విద్యుత్ స్తంభాలు మరియు పాత గోడల దగ్గర నిలబడకూడదని సూచించారు. విద్యుత్ సరఫరా పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా తడి చేతులతో స్విచ్‌లు లేదా వైర్లను తాకవద్దని హెచ్చరించారు. వాతావరణ సమాచారం కోసం రేడియో, టీవీ లేదా అధికారిక ప్రకటనలను మాత్రమే ఫాలో అవ్వాలని, అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని కోరారు. ప్రజలకు ఎలాంటి అత్యవసర సహాయం కావాలన్నా వెంటనే డైల్ 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని బీర్‌పూర్ ఎస్సై సబ్బాని రాజు వెల్లడించారు.

